Reg. No. 1118.

విడిపత్రిక అణ్ణన్నర.

"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర-డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులుచెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
షరాపు లందరివద్ద దొరకును.

ఆంధ్రపత్రిక

316029

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. SATURDAY, 1-4 1944 No. 1

బాపాలాల్ అండ్ కో.,
వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి
సామానులకు నమ్మకమైన స్థలము.
రామలోటి బిల్డింగ్సు, - రత్నాబజార్, పి. టి. మద్రాసు.

అంతిమ విజయానికి అక్కచెల్లెండ్ర కృషి

ఎలిజబెత్ యువరాణీ, మార్గరెట్ రాకుమారి, విండ్సర్‌భవనంలో అధికాహారోత్పత్తి కార్యక్రమంలో అత్యుత్సాహంతో పాల్గొంటున్నారు.

శత్రుసేనల లక్ష్యము ఇంఫాల్

జపాన్‌తిరుగుదాడులు: ప్రధానసేనానిసమీక్ష

యుద్ధపర్యవసానంగూర్చి సేనాని సంపూర్ణవిశ్వాసం

న్యూఢిల్లీ, మార్చి 31: నేటిదినం భారత అసెంబ్లీలో ప్రధాన సేనాని సర్ క్లాడ్ ఆచిన్లెక్‌గారు ఆసాము బర్మాసరిహద్దు: వద్ద జరుగుచున్న యుద్ధంగూర్చి ఒక ప్రకటన గావిస్తూ యీ యుద్ధంలో మిత్రసేనకు విజయంకలుగువిషయమై సంపూర్ణమగు విశ్వాసమును ప్రకటించిరి.

ప్రధానసేనాని తన ప్రకటనలో యిట్లు చెప్పిరి. శత్రువులు తిరుగుదాడులు ప్రారంభించగానే వారిని వెంటనే తరుమగొట్టుట అసాధ్యమైన కార్యము. ఇట్టి తిరుగుదాడులవల్ల తాత్కాలికముగా రైలురోడు మార్గములద్వారా రాకపోకలకు కొంత అవరోధము ఏర్పడవచ్చును. కాని జపానువారు ప్రారంభించిన యీ తిరుగుదాడుల ఫలితంగా భారతదేశ రక్షణకు గాని, ఆసాము రక్షణకు గాని ఎట్టి ఉపద్రవము కలుగలేదని నేను గట్టిగా చెప్పగలను. (కరతాళ ధ్వనులు) ప్రధాన సైనిక కేంద్రములను సంరక్షించుకొనుచూ మన సేనలు అచిరకాలములోనే శత్రువును సరిహద్దుల అవలకు తరిమివేయ గలవని నాకు సంపూర్ణ విశ్వాసమున్నది.

నమీక్ష

ఈ రంగంలో యుద్ధకార్యములు నిర్వహించుచున్న లూయీ మౌంటుబాటెన్ ప్రభువుగారు నాకు తెలియపరచిన వివరములను మీకు విశదపరుచుచున్నాను.

బర్మానుండి భారతదేశమునకు రెండు మార్గములు శత్రువు వచ్చుటకు అవకాశమున్నది. అరఖాను ప్రాంతం నుండి చిట్టగాంగ్ మీదుగా బెంగాల్ రాష్ట్రములోనికి రావచ్చును. ఉత్తరపు దిక్కున ఆసాము సరిహద్దులు దాటి మణిపూరు రాజ్యం ప్రవేశింపవచ్చును. అరఖానునుండి భారతదేశము లోనికి చొచ్చుకొని వచ్చుటకు జపానువారు గావించిన ప్రయత్నములు విఫలమైన విషయము మీ కందరికి తెలుసును. ఈ రంగంలో మనసేనలదే పైచేయిగానున్నవి. మాంగ్డానుండి బుతిడాంగుకుపోవు సైనిక ప్రాముఖ్యంగల రోడునుండి అత్యధికమగు నష్టంతో శత్రుసేనలు క్రమక్రమంగా తరిమివేయబడుచున్నవి. ఈ ప్రాంతంలో తామేర్పరుచుకొన్న స్థావరములను సంరక్షించుకొనుటకై జపానువారు పట్టుదలతో పోరాటం సాగించుచున్నారు. కాని దీనివల్ల వారికి అధికమైన నష్టము కలుగుచున్నదే గాని ఎట్టిలాభము కలుగుటలేదు. అరఖాన్ రంగపు పరిస్థితులు యీ విధముగనున్నది. ఇచ్చట సైనికముగా మనస్థితియే అనుకూలముగా నున్నదని నా అభిప్రాయం.

4 వేజీ చూడుడు

'23 గురు పెద్దమనుష్యులు'

లండను, మార్చి 30:

చర్చిల్‌ప్రభుత్వంపై విశ్వాసం ప్రకటించే ప్రతిపాదనపై వోటింగు తెలియగానే "23 గురు పెద్దమనుష్యులున్నారన్నమాట" అని ఒక లేబర్‌పార్టీసభ్యుడు కామన్సుసభలో కేకవేసెను,

ప్రతిపాదనకు అనుకూలుడు 425 మంది ప్రతికూలుడు 23 గురు,

తమపక్షం నెగ్గిందని తెలియగానే చర్చిల్ మందహాసం చేసెను.

హవాయికి దండయాత్రభయం

అడ్మిరలు నిమిట్జు అభిప్రాయము

పెరల్‌హార్బర్, మార్చి 30:

హవాయికి జపాను సేనల దండయాత్ర భయం ఇపుడు ఆసన్నమైయున్నదనియు, 1941 డిశం 7 తేదీ నుండి అట్టి భయమే యుంటున్నదనియు పెసిఫికు నౌకాదళసేనాని అడ్మిరలు నిమిట్జుగారు యిక్కడ ఒక కోర్టులో దాఖలుచేసిన అఫిడవిటునందు తెలిపిరి. హవాయిలో సైనికశాసనం అమలులోనుండడం అనవసరమని అధిక్షేపిస్తూ తేబడ్డ హెబియస్ కార్పస్ దరఖాస్తుకు ప్రత్యుత్తరముగ ఈ అఫిడవిట్టు దాఖలు అయ్యెను. ఇ॥ జి॥ రాబర్టుకిచ్చర్డ్సన్‌గారు కూడా యిట్టి అఫిడవిటే దాఖలుచేసిరి. (రాయిటరు)

సురేశ వైద్యగారికి 98 రోజుల శిక్ష

మిలిటరీకోర్టు నిర్ణయం

లండను, మార్చి 30:

బ్రిటిష్ మిలిటరీ అధికారుల ఉత్తరువుల ననుసరించి యూనిఫారం ధరించి, పెరేడ్‌లో పాల్గొన సందుకని భారత పత్రికా రచయితి సురేశ వైద్యగారికి 98 రోజుల కఠినశిక్ష విధించారు.

వైద్యగారిని కౌంటర్‌బరీనుండి పెయిడ్‌స్టోన్ జైలుకు మార్చినారు.

పార్లమెంటులో వైద్యగారి విషయమై జేమ్స్ మాక్స్‌టన్ ప్రశ్నలు వేస్తానని తెలుపుచున్నది.

వైద్యగారి వయసు 33. 'టైమ్స్', 'లైఫ్' అనే అమెరికా పత్రికల లండన్ సంపాదకీయ వర్గంలో వైద్యగారు సభ్యులు. ఇంగ్లండు కాపురస్థులుగా ఎంచబడరాదనీ, మిలిటరీవారి ఉత్తర్వులు వారికి వర్తించవనీ ఇంగ్లండులోని భారతీయుల సంఘం, ఆందోళనచేసింది. పార్లమెంటులో ఈ విషయమై పెద్ద చర్చ జరిగింది.

ఇంగ్లండు కాపురస్థులు తాము కౌనందున ఉత్తరువులు తమకు వర్తించరాదని కోర్టులో వైద్యగారు వాదింతుకున్నారు.



కార్పేతియను కొండలవైపున జుకోవుసేనల పురోగమనం

సర్నాటి సోవియట్‌సేనల వశమైంది

మాస్కో, మార్చి 30: బుకవినాలో సర్నాటినగరం రష్యాసేనల వశమైనట్లు అధికార ప్రకటన గావింపబడినది.

సర్నాటినగరం 1939 సం॥ వత్సరం పూర్వం రుమేనియా రాజ్యంలో చేరియున్న రుతేనియారాష్ట్రపు ప్రధాన నగరం. ఆర్థికమగను, రాజకీయముగను ఇది యొక్క ప్రాముఖ్యమగు కేంద్రము. హంగేరి రుమేనియా సరిహద్దులవద్ద జర్మనులు నిర్మించుకొనిన ప్రధాన సైనిక కేంద్రాలలో ఈ నగరం ఒకటిగ నున్నది. కార్పేతియను కొండలను దాటుటకు ఉపయోగపడుఒకకనుమ, డాన్యూబులోయకు పోవు ఒకరోడు ఇచ్చటనుండి ప్రారంభమగుచున్నవి. డాన్యూబునది ఒడ్డున యున్న గలాట్జు నగరానికి, రుమేనియా నూనెగనులున్న పోల్సెటికి ఇచ్చటనుండి రైలుమార్గములు పోవుచున్నవి. సర్నాటి నగరాన్ని జర్మనిసేనలు ఖాళీచేసినట్లు జర్మను సైనికాధికార ప్రకటన తెలుపుచున్నది. ఈ నగరానికి కార్పేతియను పర్వతశ్రేణి 80 మైళ్లదూరములో నున్నది.

మార్షలు జుకోవుసేనల పురోగమనం

కార్పేతియను కొండలపై పుకు త్వరితగతిని పురోగమనం సాగిస్తున్న మార్షలు జుకోవుసేనలు స్టానిస్లవావు నగరానికి 25 మైళ్లదూరమున యున్నట్లు వార్తలువచ్చినవి. ఈ నగరం గలీషియా రాష్ట్రంలో నున్నది. ఈ ప్రాంతంలో కొన్ని నూనె గనులుకూడ యున్నవి. నిన్నటిదినం జరిగిన యుద్ధంలో హంగేరి సరిహద్దులకు 16 మైళ్లమేరమునమున్న డెలియటిను నగరము మరికొన్ని ప్రధాన రైల్వేరోడు జంక్షనులు రష్యాసేనల వశమైనట్లు ప్రకటింపబడినది.

కమెస్టస్ పోతూలస్కిని ఆక్రమించుకొనిన మార్షలు జుకోవుసేనలు నీస్టరు నది మీదుగ పురోగమనం సాగిస్తున్నవి. కమెస్టస్ పొడోలస్కినుండి మొనిలేవు వరకు యున్న ప్రదేశం ఈ సేనల వశమునందున్నది. తత్ఫలితంగ ప్రాస్కరోవు ప్రాంతానయున్న నాజీ సేనలకు చక్రబంధం ఏర్పడినది. రష్యాసేనలు టారనుపూలు పరిసరములందున్నట్లు బర్లిను రేడియో వార్త తెలుపుచున్నది.

ఒడెస్సాపై దాడి

ఒడెస్సావైపునను దాడి ప్రారంభించిన మార్షలు కొనీవుసేనలు రిచ్‌నిట్సు అను ప్రధాన రైల్వేస్టేషనును మరికొన్ని నగరాలను స్వాధీనపరచుకొనినవి. నికోలేవు వైపునుండి వచ్చుచున్న జెనరలు మాలోనివిస్కి సేనలు బగ్ నది దిసువ భాగమునమున్న జర్మను రక్షణశ్రేణులను విధ్వంసమొనర్చి ఒడెస్సాకు 55 మైళ్ల దూరములో నున్నట్లు వార్తలు వచ్చినవి.

చర్చిల్ మంత్రివర్గములో కామన్సు విశ్వాస ప్రకటన

విద్యాశాఖబిల్లుమీద ప్రభుత్వవిజయము

లండన్, మార్చి 30: చర్చిల్ ప్రభుత్వంలో కామన్సుసభ నేడు విశ్వాసాన్ని వెలిబుచ్చింది. ప్రభుత్వానికి అనుకూలంగా 425 వోట్లు, ప్రతికూలంగా 23 వోట్లు వచ్చినవి.

మొన్న ప్రభుత్వం ఓటమికి కారణమైన విద్యాసంబంధమైన చిస్తుచట్టపవరణను తొలగించవలసిందని మంత్రి బట్లర్ ప్రతిపాదించి, ఈ ప్రతిపాదనను ఆమోదించడం ద్వారా ప్రభుత్వంలో కామన్సుసభ విశ్వాసాన్ని ప్రకటించవలెనని కోరెను. దానిపై చర్చ జరిగినతర్వాత వోటింగులో ప్రభుత్వపక్షం నెగ్గింది.

సవరణ ప్రతిపాదకులు సైతం ప్రభుత్వపక్షంగానే వోట్ చేసింది. తన సవరణ సూచించిన అభిప్రాయానికి తాను ఇంకను నిస్సందేహంగా కట్టుబడి వున్నప్పటికీ చర్చిల్‌లో తనకు గల అపరిమితమైన విశ్వాసాన్ని ప్రకటించడం కోసం తానట్లు చేసెనని ఆమె ప్రకటించింది.

'చర్చిల్ బడితె'

విద్యాసంబంధమైన చిస్తుచట్టపవరణపై వోటింగు విశ్వాసరాహిత్యంగా పరిణమించి చర్చిల్ కనిపట్టి బడితెదేసి కామన్సుసభను బాదుతున్నాడని అనూరిన్ బెవాన్ (వేల్స్ లేబర్‌పార్టీ) బ్రిటిష్ ప్రధానిని నిందించెను.

ప్రభుత్వంలో విశ్వాసం ప్రకటిస్తూ వోట్ చేసినందువల్ల ఉపాధ్యాయులతో సరిసమానంగా వేతనాలిచ్చేందుకు ప్రతికూలంగా వోట్ చేసినట్లవుతున్నదని చెప్పి, ప్రభుత్వం ఇటువంటి అసంబద్ధ పరిస్థితిలోనికి తెచ్చిపెట్టరాదని ఆయన ప్రశ్నించెను.

వోటింగుకు పూర్వం లేబర్‌పార్టీ ప్రభుత్వంలో విశ్వాసం ప్రకటిస్తూనే వోట్ చేస్తుందని పార్టీనాయకుడు గ్రీన్‌వుడ్ ప్రకటించెను.

గాంధీజీ విడుదలకోరకపోతే రాజీకి ప్రభుత్వ సంసిద్ధత

అధికారం కాంగ్రెస్-లీగ్‌లపరం చేయడానికి అధికారవర్గముల అభ్యంతరం

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 30:

ప్రతిష్టంభనమును పరిష్కరించడాని కాంగ్రెసుతోనూ, ముస్లింలీగుతోనూ రాజీ సంప్రతింపులను సాగించడానికి ప్రభుత్వం తయారుగా వుందని నాకు తెలుస్తోంది. అయితే గాంధీజీ విడుదల ఒక షరతుగా మాత్రం, అట్టి సంప్రతింపులను సాగించడానికి చేయరాదని ప్రభుత్వ షరతు.

అయితే కాంగ్రెస్ ముస్లింలీగ్ నాయకులు ప్రతిష్టంభనా పరిష్కారానికి తయారుచేసే సూచనలను కారాగృహంలోవున్న కాంగ్రెసు నాయకులకు పంపి వారి యభిప్రాయమును తెలుసుకొనుటకు ప్రభుత్వం ప్రయత్నించుతుంది.

గాంధీజీ పేరు ఎత్తకుండా ఇరతరులున్న కాంగ్రెసువారు అధికారం స్వీకరించాలని ప్రభుత్వవుద్దేశ్యం అయినట్లు కన్పిస్తుంది.

కాని గాంధీజీయే దేశం అంగీకరించగల శాశ్వతమైన పరిష్కారాన్ని సూచించగలరని అనధికారవర్గాల అభిప్రాయం.

ఫ్రెంచికోస్తా పట్టణాల ఖాళీ

లండన్, మార్చి 30:

ఫ్రాన్సులోని లారోషెలీ రాక్‌ఫోర్ట్, రయాన్ అను పట్టణాల ప్రజలలో అనేకులను ఆ స్థలములనుండి ఖాళీ చేయుటకు ఫ్రెంచి అధికారులు చర్యలైకొన్నట్లు విన్నిపెడియో నేడు తెలిపెను. ఈ పట్టణాలన్నీ ఫ్రెంచి అట్లాంటికు తీరమున దక్షిణబ్రిటనీ, గిరాండ్ నదీ ముఖద్వారము మధ్యగా యున్నవి. (రాయిటరు)

ఈడెన్ స్థానంలో ఎవరు?

బ్రిటిష్‌విదేశాంగమంత్రి రాజీనామాగూర్చివదంతి

చర్చిల్ అనుచరుల్లో ఒకర్ని నియమించవచ్చు

లండన్, మార్చి 29:—

బ్రిటిషు విదేశాంగమంత్రి ఈడెన్ రాజీనామా ఇస్తాడని విదేశాంగ కార్యాలయవర్గములద్వారా తెలుస్తున్నది.

ప్రస్తుతం వుంటుండే 'అసంతృప్తి' ఆందోళన వాతావరణంలో ఈడెన్ ఇక మంత్రిగా వుండలేడని విషయజ్ఞుల భావన.

ఈడెన్ అభిప్రాయములు చాల అతివాదధోరణిలో నున్నవని కొన్నివర్గములలో దారుణమైన విమర్శలు వినవచ్చినట్లు ఇటీవలి పత్రికా సంపాదకీయములలో ప్రస్తావనజరిగింది.

ఈడెన్ సత్యవర్తనుడని పేరు గలిగివున్నాడు. చాంబర్లేన్ ప్రభుత్వంలో తనకు సరిపడనపుడు ఆయన రాజీనామా ఇచ్చెను. ఆ తర్వాత బ్రిటిషుప్రభుత్వంలో తాను చేరిన పిమ్మట రష్యాతో బ్రిటిషు వ్యవహారం సుముఖంగా వుండడంవల్ల ఈడెను ప్రతిష్ఠ హెచ్చింది. ఈడెన్ రాజీనామా అంగీకరింపబడితే, ఆయన స్థానే రాగలవారు ఇద్దరున్నారు. సర్ అలెగ్జాండర్ కడోగాన్, క్రాన్‌బోరన్.

అట్లాంటిక్‌ప్రణాళికయే బ్రిటన్‌ప్రధాన ప్రాతిపదిక

పార్లమెంటులో చర్చిల్ ప్రకటన

లండన్, మార్చి 30:

అట్లాంటిక్ ప్రణాళికయే బ్రిటన్ ప్రధాన ప్రాతిపదికయని నేడు చర్చిల్ పార్లమెంటులో ప్రకటించెను.

ఈ ప్రణాళిక సరిగా అమలు జరగదని అపోహలు అనేకం ప్రబలివున్నవి గనుక రూజ్‌వెల్ట్‌తో సంప్రదించి ప్రణాళికను చర్చిల్ పునరుద్ఘాటించవలసిందని తెలిసాల్టన్ పోరెస్టెన్ కోరెను. అందుకు సమాధానంగా చర్చిల్ పైవిధంగా పలికెను.

అపోహలు తొలగించవలెనని తను సర్వదా ఆలోచిస్తూనే వున్నాడనీ, అయితే ఇందుకు సంబంధించినవారితరులు పైకేం వున్నారు గదా! అని బ్రిటిషు ప్రధాని అన్నాడు.

"అట్లాంటితే ఇతరుల కొంతకు ప్రణాళికలో మార్పులు జరగడం సంభావ్యమేనా?" అని పోరెస్టెన్ ప్రశ్నించెను.

చర్చిల్: "నేను ఇదివరకే చెప్పినట్లు, ప్రణాళికలోని సూత్రములే బ్రిటిష్ ప్రభుత్వ ముఖ్యోద్దేశములు."

అల్యూమినియం
నూతన పరిస్థితులు

ఇటీవలినుండి అల్యూమినియము స్టాకు ధారాళముగానుండి, కనముంయగూడ సప్లయిలు సులభముగా దొరకు అవకాశములు కనబడినవి.

అందువల్ల పౌరజనులకు కావలసిన అల్యూమినియం వంటపాత్రలు ఖరీదుగా తయారుచేయబడుచు వాడకమునకు అందుబాటులో నున్నవి.

ఈ విషయమును తెలిసికొని సరసమైన ధరలలో వారి స్టాకును విక్రయించెదరని చిల్లరవర్తకులకు సలహా యొసంగుచున్నాము.

అల్యూమినియంపాత్రలు, కంటెయినర్లు, రేకులు, తీగలు, రివెట్లు - అల్యూమినియంలో మీకు కావలసినవాటి కన్నిటికి మాకు వ్రాసికొనుడు.

జీవన్ లాల్ (1929) లిమిటెడ్,
కలకత్తా, బొంబాయి, మద్రాసు, రాజమండ్రి, ఢిల్లీ, ఏజెన్.

కావలెను

సంస్కృతము తెలిసిన ఒక తెలుగు పండితుడు కావలెను. వివరములకు, ఆనంద ప్రెస్, భీమసేనగారైన్స, మైలాపూరు, మద్రాసు.

నోటీసు

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, మేమున్న లేటు మా పినతండ్రి సముద్రాల వెంకటకృష్ణయ్యచెట్టిగారున్ను కలిసివున్న జాయింటు కుటుంబమునకు చెందిన స్థిర చరాస్తులను, తన భార్యకు సంక్రమింపజేస్తూ లేటు మా పినతండ్రి సముద్రాల వెంకటకృష్ణయ్యచెట్టిగారు వ్రాసిపోయిన వీలునామా యెంతమాత్రము చెల్లదగినది కాదు. అది మమ్ములను బద్ధపరుపదు. సదరు జాయింటు కుటుంబ ఆస్తులయిన (1) సిద్ధవటములో నిధానములు, (2) సిద్ధవటం తాలూకా, యిబ్రహింపేటలోని నిధానములు, (3) ఒంటిమిట్టవద్ద పులకొటుపల్లె గ్రామములోని నిధానములు మీద ఆమెకు యెట్టి హక్కున్న లేదు. కాబట్టి సదరు ఆస్తుల విషయములో ఆమెతో యెట్టి లావాదేవీలు జరిపినను, వారి స్వంతబాధ్యతమీద చేసినట్లుగా యెంచుకొనవలెను.

(సం.) ఎస్. నాగయ్యచెట్టి,
(సం.) ఎస్. సత్యనారాయణచెట్టి,
మదరాసు.

సూర్యప్రభ జన్మదిన సంచిక

ముదుకులూరుగట్టు ప్రవర్తమాన చిత్రంలో వస్త్ర శిల్పిగా కళారాజమంగలో, చెవులూరిచిన కవిమహారుల గేయాలతో 4-4-44 నేడిన మొదలుకుంటి 54వేళీలు 0-4-0, 0-4-6 స్థానములు పంచిన, పోస్టులో పంపబడును. చందాదారు పత్రికం పాలు బందాదు 1-12-0

సూర్య ప్రభ,
53. గోవిందప్పనాయకన్ వీధి, ఆర్ పి చెన్నపురి

రు. 50 లు బహుమతి

కుష్టు, బొల్లి పగయిరా

ఎంతమంది వైద్యులవల్లగూడ పడరని కుష్టు, బొల్లి పగయిరా వ్యాధులు, యీ ఔషధ చికిత్సతో తప్పక నయమగును. కావున దీనిని వాడి మీబాధను పోగొట్టుకొనుడు. పైపూతలు, లోపలికి సేవించుటకు మందు ఖరీదు రూ 4/-లు. స్థానం తెలియని, పుండ్లు పడ్డ 60 మైలాయలు ఖరీదు రు 3/8/- తాబీలు ఇంగ్లీషులో ప్రాసుదు.

SANJIWANI AUSHADHALAYA,
No, 44, P.O, Warisaligunj, (GAYA).

కావలెను

సిగరెట్లు యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతిపట్టణములోను యేజంట్లుకావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు, పోస్టేజికి, ప్యాకింగుకు 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. 2 (2-56)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO
P. B. 330, LAHORE.





గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర శు॥ అష్టమి
1944 సం॥ ఏప్రిల్ 1 శనివారం
శ॥ అ ప 10-43 పున రా 3-44 వర్జ్యం ప 3-9 మొ 4.51 కు శ్రీరామనవమి.
శు॥ నవమి ఏప్రిల్ 2 ఆదివారం
ఆ॥ న ప 11-51 పుష్య లె 5-54 వర్జ్యం ప 12-35 మొ 2-19 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ చైత్ర శు॥ అష్టమి
శనివారము

ప్రాతినిధ్యము

"ప్రాతినిధ్యంలేని పన్నువిధింపు కూడదు" అన్న ఎడ్ మండుబర్కు సూత్రము అబ్రహంలింకన్ ప్రజాప్రభుత్వ నిర్వచనమంతటి ప్రాశస్త్యము, ప్రఖ్యాతి గణించినది. వయోజన, అక్షరాస్య ఓటులున్న ఈ రోజులలో బర్కుగారి ఈ సిద్ధాంతము ప్రాతకాలపుదిగా పరిణమించినది. కాని బ్రిటిషు సామ్రాజ్యంలో భారతీయులకు సంబంధించినంతవరకు ఈ తాతలనాటి సిద్ధాంతాలె అమలు జరుగకుండా నిలిచిపోయినయి. దక్షిణాఫ్రికా భారతీయులు అక్కడి పన్నులన్నీ చెల్లిస్తున్నా, వారికి ఓటింగుహక్కు, ప్రాతినిధ్యంలేదు. ఇది హర్షణీయమైన పరిస్థితి, పద్ధతి కాదని మొన్న ఆదేశ శాసనసభలో యునైటెడ్ పార్టీసభ్యుడైన సర్ ఆల్ఫ్రెడ్ హెనెస్సీగా రన్నారు. అదే పక్ష సభ్యులైన పి. హెచ్. మైలరుగారు "దక్షిణాఫ్రికాపాలకసంస్థలందు భారతీయులకు ప్రాతినిధ్య మొసగవలసిన సమయమాసన్నమైనది. నెటాలు భారతీయులు ఎక్కువపన్నును చెల్లిస్తున్నారు. వారికి ప్రాతినిధ్యంలేదు. దమ్మిడి పన్ను చెల్లించకపోయినా యూరోపియనుస్త్రీలకు 21-వ ఏడు దాటితే ఓటింగు హక్కు ఉన్నది" అని చెప్పారు. దేశీయాంశ మంత్రి క్లార్క్ సన్ గారు కూడ దక్షిణాఫ్రికా భారతసమస్యను గౌరవప్రదంగా పరిష్కరించి అక్కడి భారతీయులకు సామాన్యపౌరస్థానము లభ్యమవడానికి సుముఖులుగానే ఉన్నట్లు వారి ఉపన్యాసము సూచిస్తున్నది. "మొట్టమొదట నేటాలు ప్రభుత్వం, ప్రజల ఆహ్వానంమీద భారతీయులిక్కడికి వచ్చారు. ఈ నాటి భారతీయుల ఆనాటి వారి వంశీయులు. కాబట్టి వారు దక్షిణాఫ్రికా వారే. ఇది వారి ఇల్లు. వారు విదేశీయులు కానే కారు. యూరోపియనులు ఈ విషయాన్ని గుర్తించాలి" అని శాసనసభలో ప్రకటించారు. ఈమాటలు సవ్యమైన దృక్పథాన్ని ప్రదర్శించుటమే కాక, అక్కడి అధికారులమనో వైఖరులు కాస్త అభివృద్ధి మార్గాలను అనుసరించబోతున్నాయన్న ఆశకు ఎడమిస్తున్నాయి. అయితే దర్బానులో భారతీయుని కోరికకి బట్టలు ఉతుకుదుకాణంపెట్టుకోటానికి లైసెన్సు నివ్వకపోవటం గమనిస్తే జాత్యహంకారం చాలామంది నక్కడ ఇంకా పీడిస్తునే ఉన్నదని అనుకోవాలి. అధికారులు, బాధ్యతాయుతులైన నాయకులు పట్టుబడితే ఈ సమస్య సామరస్యంగాను, సౌజన్యంతోను పరిష్కారం పొందకపోదు. భారతీయులు మొదటినుండీ సమాధాన వైఖరినే అవలంబిస్తూవచ్చారు. ఈ విషయం క్లార్కు సన్ గారే ఒప్పుకున్నారు. అయితే అక్కడి యూరోపియనులు కూడా తమ వైఖరి మార్చుకొని భారతీయులు కూడా తోడి మానవులే నన్న నంగతిని గుర్తించవలసియున్నది.

కాని ఇంటగెలిచి రచ్చ గెలువవలెనన్న సిద్ధాంత ప్రకారం భారతీయులు పరాధీనంలో ఉన్నంత కాలమూ దక్షిణాఫ్రికాలో వారు పడుచున్న అగచాట్లు అవమానాలు తప్పవు. మన దేశంలోనే ప్రభుత్వాధికారంలో సిసలైన ప్రజాప్రాతినిధ్యం లేనపుడు దక్షిణాఫ్రికాలో ఏ విధమైన ప్రాతినిధ్యం లేకపోవటం ఆశ్చర్యానికి కారణం కాజాలదు. ఆర్థిక బిల్లుపైన జరిగిన చర్చలు ప్రస్తుత ప్రభుత్వ జడత్వమూ, ప్రజల నిస్సహాయతనే నొళ్లె వెల్లడించినవి.

అయినా బుద్ధిశాలి సర్ ఉస్మాన్ మహాశయుడు, రాజప్రతినిధి కార్యవర్గ సభ్యుడుగా ఉండి దైవకార్యము నిర్వహించుచున్నట్లు చెప్పిరి. తానా పదవిని అంగీకరించినందుకు ఒకరికి క్షమాపణ చెప్పుకోనవసరం లేదనిరి. ఇది నిజమే. ప్రజలెవరూ వీరి నాపదవికి నిర్ణయించలేదు, పంపలేదు. అందువల్ల తమ పదవీ ప్రసాదకులను పొగడటం ప్రజాప్రతినిధులైన వారిని తెగడటం విశేషంకాదు. కాని అంతటితో ఆగక ఈ దేశం ఎవుడైనా ప్రజాబాధ్యతాయుత మైన ప్రభుత్వాన్ని ఎరుగున్నదా? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలో గల విశేష భావ మేమో సర్ ఉస్మాన్ గారికే బోధపడాలి. కాని ఒకటిమాత్రం తథ్యం. వెనుకటి మాటేమో గాని ముందు మాత్రం, సర్ ఉస్మాను బోటి ప్రభృతులు, జాతీయ నాయకులను ఈ సడించుతూ, ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా, ఇలా పదవులను అంటిపెట్టుకొని ఉన్నంతకాలం బాధ్యతాయుత ప్రభుత్వం దూరమవుతూనే ఉంటుంది. తాము కనుక తమ పదవులకు రాజీనామా ఇచ్చి మరొకరు వారిస్థానంలో లేకపోతే దేశాన్ని జపానువారు ఆక్రమిస్తారు అని వారనటం చూస్తే వారి భ్రమకు మితిలేదా అనిపిస్తుంది.

"మేము" అంటే ఎవరనో వారి తాత్పర్యం. ఒకవంక యూరోపియను కార్యవర్గసభ్యులు ప్రస్తుత రాజ్యాంగ విధానం క్రింద పరిపాలనా విధానం ఇలా ఉండక తప్పదని చెపుతూ ఉంటే, సర్ ఉస్మాన్ వంటివారు తమ పదవులకు లేని గొప్పతనాన్ని చూపి ప్రయత్నించటం విచిత్రం, విషాదం కూడాను. ఇన్నాళ్లు కాంగ్రెసు, ఏ సంపూర్ణ స్వాతంత్ర్యంకోసం గోలపెడుతున్నదో అది క్రిప్సు ప్రతిపాదనలు ఇవ్వబోతే కాంగ్రెసు తృణీకరించిన దన్నారు. యుద్ధం మధ్యలో కాంగ్రెసుకు పట్టంకట్టబ్రిటిషువారు అంగీకరించక పోవటంవల్లనే కాంగ్రెసు క్రిప్సు సూచనలను తిరస్కరించటానికి ఒక కారణమన్నారు. సంపూర్ణస్వాతంత్ర్యమనేది ఇవ్వదలిస్తే, బ్రిటిషువారు ఒకరికి పట్టంకట్టి పోవట మనేది ఏముంటుంది! బ్రిటిషువారు అధికారం వదలుకుంటే అది ఎవరికి వప్పజెప్పవలసియుంటుంది అనేది తరువాత ప్రజలు నిర్ణయిస్తారు. ఇప్పటి రాజప్రతినిధి కార్యవర్గంలో ఉన్నవారికి క్రిప్సుసూచనలు బ్రహ్మాండంగానే కనుపడుతాయి. నిజానికి ఆ సూచనల ప్రకారం ఇప్పటికన్న కార్యవర్గ సభ్యులకు ఎక్కువ అధికారం ఉండదని శాస్త్రి కారు లెంతమందో చెప్పారు. సర్ ఉస్మాన్ గారి మోస్తరే క్రిప్సు సూచనలను సి. రాజగోపాలాచారిగారు హర్షించారు. బ్రిటిషు పత్రిక డెయిలీ సర్కారు ఆయన హర్షణకు ఆధారం లేదంటోంది.

ప్రభుత్వమంటే ఎవ్వరికీ విశ్వాసంలేదు

స్టేటు కౌన్సిలులో పైనాన్సు బిల్లుపై విమర్శలు

'మనకుజరిగినమేళ్లన్నీ బాధ్యతలేని కార్యవర్గం చలవవల్లనేన'ని సర్ ఉస్మాన్

న్యూఢిల్లీ, మార్చి 30:

స్టేటుకౌన్సిలువారి సమావేశమై ఆర్థికబిల్లుపై చర్చను సాగించారు. అప్పుడు కలికర్ గారు మాట్లాడుతూ ఇల్లా చెప్పారు:- "భారతీయులను విశ్వసించి, జాతీయ ప్రభుత్వాన్ని నెలకొల్పితేనే తప్ప యుద్ధయత్నాలు చచ్చుగానే వుంటయి. దేశనాయకులను విముక్తి నిచ్చి ఇతర పార్టీలతో సంప్రదించేందుకు సన్నాహాలు చెయ్యాలి. దేశపాలనకు స్వదేశీయులు కోకొల్లలుగా వుండగా విదేశాలనుంచి అనుభవజ్ఞులని చెప్పి దిగుమతిచేయించటం శోచనీయం. తాము నెలకొల్పుకొన్న హైకోర్టులను తామే నష్టపోక కొత్త కొత్త ఆర్డినెన్సులను ప్రభుత్వం వారు జారీ చేస్తున్నారు. దేశరక్షణ వుద్యోగాలలో చేరిన అనేక మందికి వారి పూర్వ వాసనల కారణంగా స్వప్తి చెబుతున్నారట. ఈ విషయమై సర్వసేనాని ఒక ప్రకటన చెయ్యటం అవసరం. నిష్పక్ష న్యాయవిచారణ సంఘాన్ని నియమించి ఈ అన్యాయాన్ని పారద్రోలాలి.

ప్రభుత్వ ముఖరత్వం

ఆర్థిక బిల్లును ప్రతిఘటిస్తూ పండిత హృదయనాథ కుంజ్రూ గారిల్లా మాట్లాడారు:— ప్రభుత్వంవారు తమ ముఖరత్వాన్ని వదలటంలేదు. రైల్వేరేట్ల హెచ్చింపు విషయమై సాంతంగా ఆలోచిస్తామని రవాణాశాఖా సభ్యుడు చెప్పాడు. శాసనసభ నిరాకరించినా గూడా ఇవాళ నైస్రాయి ముద్రపడిపోయి బిల్లు వచ్చి మా ముందర కూర్చుంది.

ప్రభుత్వఋణాల వుద్దేశ్యం

బ్రిటిషువారి యుద్ధావసరాలకు భారతదేశంలో కొనక్కోవటానికే దేశంలో కొత్త ఋణాలు తీస్తున్నారు. ఇవి మొత్తం రు. 580 కోట్లు అయ్యేట్లున్నయి. 1942-43 నుండి వడ్డీ రేట్లు 10 కోట్ల 80 లక్షలు పెరిగిపోయినయి. స్టర్లింగు నిల్వలపై బ్రిటను 1½% వడ్డీ ఇస్తోంది. మనం 8% ఇచ్చుకోవలసి వస్తోంది. యిక బంగారపు ఆర్థిక ధరలు తగ్గించటానికి స్వేచ్ఛగా దక్షిణాఫ్రికానుంచి బంగారాన్ని దిగుమతి చేయించాలి. అప్పుడుగాని ఈ గిరాకీ తగ్గదు. ఇక పునర్నిర్మాణానికని అనేక కమిటీలను నియమించారు. ఇంతవరకు వాటి అతీగతీ తెలియదు. ప్లానులు చెయ్యకపోవటం లేకపోతే మానిరి—వాటి కాధారమైన వుద్దేశ్యాలుగూడా వారి బుర్రల్లో సూన్యం.

సరిహద్దు యుద్ధవివరాలు కావాలి

ప్రభుత్వ ప్రకటన రావటానికి పూర్వమే సర్వసేనాని అస్సాం సరిహద్దులో జరిగే యుద్ధాన్ని గూర్చి చెప్పటం బాగానేవుంది అయితే మణిపూరులో ఏం జరుగుతోందో సరిగా మాకేం తెలియటంలేదు. వార్తల నివ్వటంలో అనవసరమైన కాలహరణం చేస్తున్నారు. భారతదేశంమీదికి దండయాత్రభయం లేదంటూనే వున్నారు. ఇదిగో సరిహద్దుల్లోకి వచ్చేశారు అని ఒక నాడు హఠాత్తుగా చెప్పారు.

జాతీయ సైన్యం

ఇక భారతీయసేనలకు ఎంత వేతనాలు హెచ్చించామన్నా బ్రిటిషుసేనల కిచ్చే దాంట్లో మూడోవంతే ఇస్తున్నారు. సైన్యములో పెద్ద వుద్యోగాలకు భారతీయులనే ఎక్కువగా చెయ్యాలి. దేశభక్తి అస్తికి, నరనరానికి జీర్ణించిన భారతీయులుగల ఒక జాతీయ సైన్యాన్ని నిర్మితంచెయ్యాలి. బ్రిటిషు ప్రభుత్వమంటే ఆదరించేవా రెవ్వరూ లేరు. హిందువులకు విశ్వాసంలేదు. మహమ్మదీయుల కంతకన్న లేదు. అధికారాన్ని వదలుకుందామనే వుద్దేశం ప్రభుత్వానికుంటే చిటికలో చిక్కు వీడిపోతుంది. ఒకవంక మీరూ మీరు కలసి రండి అంటూనే కలసి రావలసినవారిని జైళ్లలో వుంచారు. విచారణలేకుండా అంతులేక నిర్బంధంలో వుంచటం అన్యాయం.

దోపిడికి అంతవుందొద్దూ

హుస్సేన్ ఇమాంగారు బడ్జెటు అంకెలను వుదహరిస్తూ వాడుకకు తగినన్ని వస్తువులు లేకుండా ప్రజల కొనుగోలు శక్తిని హెచ్చించి ప్రయోజనమేమని అడిగారు కడకు ఆస్ట్రేలియాగూడా ఇండియావచ్చి బంగారాన్ని హెచ్చుచేట్లకు అమ్ముకుంటోంది. ప్రతివారిని పోషించటానికి ఇండియా కామధేనువులా కనిపిస్తున్నట్లుంది బ్రిటిషు ప్రభుత్వపు కోపిడిలో దక్షిణాఫ్రికా గూడా పాలుకు తియాలైంది. ఈ రంగంలోకి అంతా వుడిగిపోయాక సేనూ వున్నానని భారత ప్రభుత్వం బయలు దేరింది. దీనికంతకూ బ్రిటనుకు ఇండియా ఒక జమేదారుకన్న కానాకష్టమైపోవటమే కారణం.

అధ్యక్షులు:— ఈ సభలో ఇది ఉపన్యసించదగిన భాషేనా.

ఉస్మాన్:— మేం గూడా వారి మాటలను వారి కప్పజెప్పగలం. కాని మేము అంత నీచానికి పోము.

ఇమాం:— వ్యక్తిగతంగా ఎవరినీ అమర్యాద చెయ్యాలని నా సంకల్పం గాదు బ్రిటిషు ప్రభుత్వానికి భారత ప్రభుత్వం ఒక పుపొంగం అయిపోయిందని నే నన్నాను.

ఇంగ్లండులోవున్న రేటుకు ఇండియాలో వెండి కొన్నప్పుడు బ్రిటనులోని ధరకు బంగారాన్ని భారతీయులెందుకు దెచ్చుకోరాదూ? అసెంబ్లీలో ఆర్థిక సభ్యుడుగానించిన ప్రకటనలవల్ల బంగారం వ్యాపారానికి గిరాకీహెచ్చిపోతోంది అమెరికా, బ్రిటను అంతులేని ధరలకు అమ్ముచున్నారు. ఇది చట్టబద్ధమైనదోపిడి గాక మరేమౌతుంది?

దొంగ మార్కెటు

ప్రభుత్వ విధానమే దొంగ మార్కెట్లను ప్రోత్సహించింది. మిలిటరీ కంట్రాక్టర్లు తదితరులూ వారికి తోడ్పడుతున్నారు. ఏమైనా ప్రభుత్వ చర్యలు అధికచలామణిని అరికట్టడాని కే విధంగానూ తోడ్పడలేదు.

ఎంతమాత్రం న్యాయంకాదు

ఇండియాలోని బ్రిటిషుసేన ఖర్చు ఇండియా భరించటం ఎంతమాత్రం సబబుకాదు. గ్రేటుబ్రిటనులో అమెరికా ఖర్చుకు బ్రిటను అచ్చుకుంటోందా? ఇండియాకు పంపిన సేనలకు అమెరికా మనల్ని జీతాలు బత్తేలు ఇమ్మంటోందా? అమెరికన్ సేనలున్న నిమానాశ్రయాల ఖర్చు మాత్రం మనం ఎందుకు భరించాలి. బర్మాను జయించటానికి సైనాను తోడ్పడటానికిగా వారిని తెచ్చింది

కార్యవర్గ విమర్శ

వైస్రాయి కార్యవర్గంవారు దేశానికేమీ మేలు చెయ్యలేక పోయారు. వీరికందరికి వుద్యోగాలిచ్చింది. వీరిమీద ప్రేమకొద్దీకాదు. భారతీయులే పరిపాలిస్తున్నారని లోకానికి చాటటానికని. ప్రజలకు వీరంటే విసుగెత్తు విశ్వాసం గూడా లేదు. ప్రభుత్వానికి ప్రజల సహాయం కావాలా? వారు నిరించిన "వరులు" కావాలా?

అధ్యక్షులు:— మీరు మొదటి నుంచి కార్యవర్గ సభ్యులను పట్టించారు. క్రింది సభవారి సంప్రదాయాన్ని మీరవలంబిస్తున్నట్లున్నారు.

ఇమాంగారు:— బ్రిటిషుప్రభుత్వంవారు భారతదేశాన్ని పిండుకుంటూంటే గడ్డిపెంచి కూర్చున్నారని నా అభిప్రాయం.

అధ్యక్షులు.—పిండటం అనేమాటకన్న ఇంకా మర్యాదగా మాట్లాడండి.

ఇమాంగారు:—భారతీయులకు బ్రిటిషు ప్రభుత్వపు పెడదవదలించుగోదలచుకున్నారు గాని భారత ప్రభుత్వాన్ని గాదు. వీరంటే మాకు సానుభూతివుంది. తమకేమీ అధికారాలు లేవనిగూడా వారు పాపం చాలా సార్లు చెప్పుకున్నారు.

సర్ ఉస్మాన్:—అదినిజమైనా అబద్ధమైనా

అధ్యక్షుల —వీటిని మీరు సరకు చెయ్యకండి.

ఇమాం:— సభానాయకుడికి రహస్యంగా ఆయనపేరు చెబుతాను.

కొత్తపన్నుల ఖండన

సర్ ఎన్. గోపాలస్వామి అయ్యంగారు ఆర్థికబిల్లును ప్రతిఘటిస్తూ కొత్తపన్నులను ఖండించారు. అసెంబ్లీవారు నిరాకరించాకనైనా వాటిని ఉపసంహరించు కోవలసిందన్నారు. కార్యవర్గపు ప్రతిష్ఠచూడరారు. నాయకులను వదలిపెట్టాలి. ప్రతిష్టంభనను పరిష్కరించాలని ప్రభుత్వానికి చీమకుట్టిట్లయినా లేకపోవటం శోచనీయం.

సర్ మహమ్మద్ ఉస్మాన్

సర్ మహమ్మద్ ఉస్మాన్ గారు చప్పట్లో పాల్గొంటూ ఇల్లా చెప్పారు. ఇంతవరకు కనివిని ఎరుగని యుద్ధజ్వాలల్లో మనం తగులుకొని వున్నాం. ఆ మాటను విమర్శకు లెవరూ గమనించినట్టులేదు. అన్ని దేశాలవారు తమ విభేదాలను సమయ దేశమున్నామనం మటుకు ఇల్లాగేవున్నాం యుద్ధంవచ్చాక లిన్లిత్గో ప్రభువు ఇండుకు ప్రయత్నించి విఫలుడయ్యాడు. వారెంతకూడగట్టుకు వద్దామన్నా కీరు కలసిరాలేదు. ఇంకా క్రిప్సు ప్రతిపాదనలు నిలచే వున్నవని వేవెల్ ప్రభువు శాసన సభలవారి ఎదుట మాట్లాడినప్పుడు చెప్పనేచెప్పాడు. మనలో మనం కలసి రావటానికి ఇంకా మించిపోలేదు.

కాంగ్రెసు దూషణ

కాంగ్రెసువారు చిరకాలంగ స్వరాజ్యం కోసం పోరు పెడుతున్నారు. క్రిప్సు ప్రతిపాదనలలో పూర్ణ స్వరాజ్యాన్నిచ్చినా, అందులో ముస్లింస్వయం నిర్ణయ హక్కు అంగీకరించబడి యుండటంవల్లనూ, యుద్ధకాలంలో కాంగ్రెసునే నమ్మి అధికారం పట్టబెట్టి బ్రిటిషువారు మాటా ముల్లె కట్టుకు ఓడి యెక్కటానికి సిద్ధంగా లేకపోవటం వల్లా అవి పనికిరాక పోయినయి. దేశభక్తి అంతా రాజకీయ పక్షాలవారి సొత్తుగాదు. నేను కార్యవర్గంలోకి వచ్చినందులు నేనెవరు కుమను అర్థించవలసిన పనిలేదు. ఇతరులు ప్రమాదసూచన కనిపించటంతోనే పరుగెత్తకపోవటంతోనే యిది నా విధ్యుక్త ధర్మంగా ఈ భారాన్ని నా భుజాలపై వేసుకున్నాను. (హర్షం) కాంగ్రెసు గనక కొంచెం ఓపికపట్టి బాధ్యతతో మెలగి రాజీనామాల నివ్వకుండా వుండివుంటే అనన్యసామన్యమైన వివేకవంతులు త్యాగమూర్తులు మన భాగ్యవిధాతలుగా వుండేవారు. అయితే బాధ్యత తెలసి మెలగటం వారి ఇంటా వంటా లేదు. ఎప్పుడుగూడా ఏదో ఒక సాకుజూపి చేసులు దులుపుకుంటారు తమను నమ్మి ఎన్ని పరిపాలకులుగ పంపినవారి ఇక్కట్లనైనా గమనించలేదు. ఇతరుల హక్కులను వారు గుర్తించక పోవటంవల్లనే మనకీ దౌర్భాగ్యం పట్టింది. మాట్లాడితే కార్యవర్గసభ్యులు ఎవరికీ బాధ్యులుగారని దూషిస్తూ వుంటారు. భారతదేశానికి జరిగిన మేలంతా మొదటినుంచీ ఈ బాధ్యతలేని కార్యవర్గంవారి వలవల్లనే గదా! భారతదేశంలో బ్రిటిషు ప్రజాస్వామ్య పద్ధతి పనిచెయ్యదు. ఇక్కడ వచ్చిన అరిష్టం మత విభేదాలకు ప్రాధాన్యమివ్వటం. జాతీయభావమనేది కంచుకాగడా పెట్టి వెతికినా మనలో కనిపించదు. ఇక బ్రిటిషువారిని అనేం లాభం?

రావు బి॥ ఎస్. కే. దాస్ గారు బిల్లుకు అనుకూలంగా మాట్లాడారు.

రాజీనామానిస్తే జపాను వస్తుందట

ఇండియా ప్రభుత్వ ఓటమిని-బ్రిటిషు ప్రభుత్వ ఓటమిని సాదృశ్యం చూపిస్తూ అక్కడ చిప్పిలు ప్రభుత్వం యెంత గడగడలాడిందో చూడమని ఎస్. కె. రాయిగారికి రన్నారు.

సర్ ఉస్మాన్:— మేం ఇవాళ రాజీనామా ఇస్తే మాస్థానాల్లో కూర్చోవటానికి ఎవ్వరూ రారు. లేదు జపానువారువచ్చి కూర్చుంటారు. వివేకంగా మెలగి హెచ్చు దేశభక్తిని చూపగలను.

రెజాయి కరీంగారు బిల్లును ఎదిర్చారు ఎం. ఎల్. దాస్ గారు అవసరమైనపుడు ఏదారితోక్కినా ధరవాలేదని బిల్లును సమర్థించారు. లేదు తిరిగి పైనాన్సుబిల్లుపైచర్చ సాగుతుంది.

కలకత్తా కార్పొరేషను ఎన్నికలు

14 గురు స్థానములను గోల్పోయిరి

కలకత్తా, మార్చి 30:

కార్మిక నియోజకవర్గముల వోట్లు తప్ప తక్కిన అన్ని నియోజకవర్గముల వోట్లు నేటి సాయంకాలము కలకత్తా కార్పొరేషను కౌన్సిలు ఛేంబరులో లెక్కింపబడెను. ప్రస్తుత సభ్యులు 42 గురు మరల ఎన్నికొనబడిరి. 14 గురు తమ స్థానములను గోల్పోయిరి.

కార్పొరేషను నందలి ముఖ్యపక్షముల బలాబలము క్రింది విధముగా నున్నది:— 22 మహమ్మదీయ స్థానములలో ముస్లిం లీగుకు 19 స్థానములు లభించెను. బోసు కాంగ్రెసుపక్షమునకు 21 స్థానములు, హిందూమహాసభవారికి 16 స్థానములు లభించెను. అధికార కాంగ్రెస్ పార్టీవారు అభ్యర్థులను నిలుపలేదు. మొత్తం సభ్యుల సంఖ్య 98. అ. ప్రె.

బంగారంధర

తిరుగుముఖం పెట్టింది

బొంబాయి, మార్చి 30:

ఇవాళ ప్రారంభంలో బంగారం ధరతులం 80 రూపాయిలుండి క్రమేపీ, వెండి ధరతోబాటు తగ్గుతూవచ్చింది. బంగారం వ్యాపారంలో లాభాలు చేసుకుందామనే ఆశ అధికమవడంతో మళ్లా ధర పెరిగింది. తులం 76 రూపాయిల ఎనిమిదణాలు వరకూ తగ్గింది. ఇవాళ రిజర్వుబాంకు ఒక లక్ష తులాల బంగారం విక్రయించిందని తెలుస్తోంది. ధర 78 రూపాయిలు 79 రూపాయిలు మధ్య ఉన్నది. వెండి వ్యాపారం మందంగానే వుంది. మళ్లా సాయంత్రానికి ధర కొంచెం పెరిగింది. మార్కెటు మూసేసరికి బంగారం తులం 1 కి 77 రూపాయిలు వెండి నూరు తూంలకి 136 రూపాయిలు వుంది.

కలకత్తా మార్కెటు

మార్చి 30 మింటు బంగారం నిన్న సుమారు 80½ రూపాయిలు అమ్మింది. ఇవాళ మధ్యాహ్నం నాలుగు గంటలకు 77½ రూపాయిలకు వచ్చింది. రిజర్వుబాంకు నిన్న తులం రు 71-10 కు అమ్మకం చేసింది. ఇవాళ రిజర్వుబాంకు 74 వరకూ ధరను పెంచింది. మరిపిక 25 తులాలకంటే యెక్కువ అమ్మడం లేదు బాంకిలో జనం కిటకిటలాడుతూ వుంది.

కాలక్షేపం

కిటికీలోంచి సూర్యుడు తొంగిచూస్తున్నాడు. దూరాన పున్నాగచెట్టుమీద నుంచి పక్షుల కలకలం వినిపిస్తూవుంది. మాలక్ష్మి దూడ్నిడిచి, యల్లావు పాలు పితికింది. కాన్సెపటికల్లా బల్లమీద కప్పులోని కాఫీ ఘుమఘుమలాడుతూ నన్నూ రింగ పాగింది. కాఫీ సేవించటానికి తయారయ్యేంతట్లో కుర్రాడొచ్చి 'పత్రిక' బల్ల మీద పెట్టి వెళ్లిపొయ్యాడు.

* * *

కాస్తకాస్త కాఫీ సేవిస్తూ పత్రికపుటలు తిప్పుతున్నాను. హెడ్డింగుల మీదినుంచి దృష్టి యింకా వార్తలదాకా నడవలేదు. 'బంగారం తులం 80' రూపాయల పన్నెండణాలని' చదివేప్పటికి ఏవేవో ఆలోచనలు బుర్రలో కెక్కినై. సవరడెబ్బై అమ్మినప్పుడు మా ఆవిడ నగట్టు కొంత అమ్మితే లుగురెట్లు లాభం వస్తుందిగదా అని యోచన చేసిచేసి, తీరా అవగటానికి వచ్చేసరికి ధైర్యంచాలక లోలోపలనే అంతరించిపోయిన ఆశ, బంగారం వెల పెరుగుతుందన్నవార్త చూచేసరికి మళ్లీ కాస్త చిగిరించసాగింది.

* * *

ఇంతలోకి మా పక్కయింటి రాఘవయ్యగారు చక్కావచ్చి 'ఇవాళవర్జ్యం ఎన్నిగంటలకు బావగారూ?' అంటూ గుమ్మంలో నిలబడ్డారు. కుర్చీచూపించి కూర్చోమనిచెప్పి, మరో కప్పు కాఫీ పురమాయించాను. కాని, రాఘవయ్యబావ చెప్పబోతే కాస్త చెప్పబోతేనే వుంచి 'కాఫీకేం లెండి. తొందరగా చెప్పండి. ఆ వర్జంటు పనుంది. తరవాత వొస్తానన్నాడు. ఆంధ్రపత్రిక రెండోపుట తిప్పి గంటల పంచాంగం చూసి వర్జ్యం పగలు 10-10 మొదలు 11-50 వరకు అని చెప్పంగానే 'ఐతే వస్తా' నంటూ రాఘవయ్యగారు కిర్రు చెప్పుల కిరకిరతో రెండో కప్పు కాఫీ వచ్చేలోపలనే అదృశ్యుడైనాడు.

* * *

రాఘవయ్య బావధర్మమా అంటూ రెండో కప్పు కాఫీ కూడా నేనే ఖర్చు చేశాను. నామీపింకా గంటల పంచాంగం మీది నించి కిందికి దిగలేదు. తిథివార నక్షత్రాలను గురించి యోచిస్తూ వుండగా అక్కడే "1944 సం॥ మార్చి 31 శుక్రవారం" అని ఇంగ్లీషు తేదీ కంట బడింది. మనస్సు ఎక్కడికో వెనక్కి నడవసాగింది. 'ఇవ్వాళ్టితో మార్చి నెలాఖరా? రేపట్నించీ ఏప్రిల్ మొదలా? 'ఆంధ్రపత్రిక' ప్రారంభించిం తరవాత ఇలాంటి ఏప్రిల్ నెలలెన్ని గడిచాయి? 1929 లో బెజవాడ దుర్గాకళామందిరంలో ఆంధ్ర, కృష్ణాపత్రికల సమ్మేళనం జరిగినప్పుడు నుంటూ, ఆంధ్రదినపత్రిక 1914 సంవత్సరం ఏప్రిల్ నెల 1 వ తేదిని (అప్పటికింకా దేశోద్ధారక బిరుదాంకితులు కాలేదు) శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు మద్రాసు మహానగరంలో ప్రారంభించినట్టువిన్నాను. లెక్కించాను. ఆంధ్రపత్రిక ఆరంభించిం తరవాత ముప్పయి వసంతాలు గడిచాయి. నేటితో పత్రికకు ముప్

కురుపులు,

మొటిమలు, వ్రణాలకు అమోఘమయిన యీ ద్రవౌషధాన్ని వాడి చూడండి.

మీ కెమిస్టులవద్దను బజారులోను దొరుకును.

D.D.D. PRESCRIPTION

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

గ్రాత్తరలాలు! గ్రాత్త పోడ!!
నవరత్న బంగారు-కావలసినప్పుడు పొట్టుచేసుకోవచ్చును.

ఉంగరములు

ఇది బంగారు గట్టువేసి నవరత్నాలు. లోపల రోహిణి కడ్డిమీద బంగారు రేకు తొడగబడి యుంది. కొద్ది బరువుకి ఎక్కువ గౌరవము.

మా కాలెదారులందరు మా టి.టి.యస్. గోల్డన్ మెటల్ సగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత వన్నె తగ్గుతున్నవి, అట్లు లేకుండా చేయవలసిన దని వ్రాసిన లేఖలకు మేము ఈ జీవిత కాల గ్యారంటి రత్నాలను ప్రచారంలోకి పెట్టుతున్నాము.

ఉంగరము 1-కి కూ. 10-0-0.
వి. పి. చార్జి కూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో., 280, వాల్‌టాక్సురోడ్, పి. టి. మద్రాసు,
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు.
గోపుకారి బిల్డింగ్సు, బెజవాడ

మలోలినా

మలేరియా, కాలఅజార్, అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము, లివర్, స్ప్లీను ఉబ్బరము, కామెర్లు వగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుర్గుణములు కలుగవు. జ్వరాన్ని, జ్వర లక్షణాలను త్వరలో పోగొట్టును. మలేరియాజ్వర పీడితులను గర్భిణిస్త్రీలు కూడ వాడవచ్చును.

RAYMANN LABORATORIES,
Post Box No. 12210, Calcutta.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ,
(2) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నడుమునొప్పి, ఋతు సంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి.వి.రెడ్డి, ప్రొప్రయిటరు, బి.రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

కిరసను నూనెకు కొత్త కూపన్లు

మద్రాసు, మార్చి 30:

బియ్యంయొక్క కొత్త రేషనుకార్డు రిజిస్టరు చేసుకొనేందుకు యిచ్చేటప్పుడు ప్రజలు తమ కిరసనునూనె ప్రస్తుత కూపన్లను కూడా తమతమ కిరసను డీలర్లకు యిచ్చివేయాలని యిందు మూలమున తెలుపబడుచున్నది. విద్యుద్దీపాలు గల యిండ్లలో నివసించేవారు తమ కూపన్లను డివిజనలు ప్రధాన కార్యాలయమునుండి జమయవలెను.

అంగళ్ల వారు, మార్కెట్లలోని వ్యాపారస్థులెల్లరు (విద్యుద్దీపాలున్నా లేకపోయినా) ఎప్పటి వలె డివిజన్ హెడ్ క్వార్టర్సు నుండి ఏ. ఆర్. పి. పోస్టు ద్వారా బంపియవలెను.

కొత్త కూపనులు 1944 ఏప్రిలు 1 వ తేదీ నుండి అమలులోకి వచ్చును. అవి ఏప్రిలు మొదటి వారంలోగా పంచబడును.

ఉర్దూ సర్వస్వం

హైద్రాబాద్, మార్చి 30: ఉర్దూలో విజ్ఞాన సర్వస్వమును తయారుచేయడానికి సన్నాహము లన్నీ పూర్తి అయినవి. మొదటి సంపుటి అచ్చవుతూ వుండికూడా.

అలవకొండ వెంకట సుబ్బయ్యగారు

నంద్యాల, మార్చి 30: కాంగ్రెస్ కార్యకర్మి అలవకొండ వెంకట సుబ్బయ్యగారి పెరోలుగడువును మరొక మాసంరోజులు హెచ్చించినట్లు వుత్తరువులు వచ్చినవి.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవసరము లేదు. మీ పడక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రతిదినము మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులోనికి ప్రవహించుచుండవలెను ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహింపనియెడల, మీటు లిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును అందువల్ల విరేచన బద్ధక మేర్పడును. దేహమంతయు విషమయమై నీరసము నిస్సత్తువ యేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును.

భేదిమందులు తాత్కాలిక సుఖమునే కలిగించును. ప్రేగులు తిరిగినంత దూరమును అస్వస్థత లొలికిపోయి. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్టర్సు మాత్రలు ఉపయోగించును. అందువల్ల మీకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నెమ్మదిగా పనిచేయును. అయినను పైత్యరసప్రసారమునకు అద్భుతముగా పని చేయును. రెండవ ప్యాకెటు మీద కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు ఇతర నుండులను వాడవద్దు.

CARTER 37

ఐ.సి.ఎస్. ఉద్యోగికేసు

రెండవ ముద్దాయి కన్‌ఫెషన్ స్టేటుమెంటు

రాజమహేంద్రవరం, మార్చి 28.

శ్రీ స్వామినాథన్ ఐ. సి. యస్ గారి కేసులో నేడు ప్రాసిక్యూషన్ పక్షమున 104 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా శ్రీ మోహిబుల్లాగారిని విచారించిరి. శ్రీ మోహిబుల్లాగారు తమ రెండవముద్దాయికి అచ్యుత రామయ్యగారి రిచ్చిన కన్‌ఫెషన్ స్టేటుమెంటును 2-9-43 తేదిని రికార్డుచేసితిమని చెప్పుచు స్టేటుమెంటును పూర్తిగా చదివిరి. అందలి ముఖ్యభాగములను క్రింద పొందుపరచుచున్నాను.

"రాజమండ్రి నెం 1 టవున్ పోలీసు వారు సొమ్ము అపహరించినట్లు 11 కేసులు రిజిస్టరు చేసియున్నారు. అందు భద్రాచలం జాయింటు మేజస్ట్రేటుగారి కోర్టులో 5 కేసులు విచారణకు వచ్చినవి. ఈ 5 అయిటములనుగురించి నేను కోర్టులో స్టేటుమెంటు యివ్వదలచితిని. గనుక వాటి విషయమై యిప్పుడేమియు చెప్పదలచుకొనలేదు. తక్కిన 6 అయిటములనుగురించి యింకొ ముందు రాబోయే అయిటములనుగురించి మనఃసాక్షిగా నాకు తెలిసినంత వరకు పూర్తిగా చెప్పదలచుకున్నాను. "నాకైదు పనులు 1940 జనవరిలో ప్రారంభమై 1942 నవంబరు ఆఖరుతో పూర్తి అయినవి 1939 సెప్టెంబరులో నేను రాజమండ్రి సబ కలెక్టరు ఆఫీసులో జేరితిని. అప్పుడు స్వామినాథన్ గారు సబుకలెక్టరు 10-10-40 తేదినుండి 26-12-40 తేదీ వరకు వారు సెలవుమీద వెళ్లినారు. ఈ కాలములో వారి యింటికను ఖర్చులు యిచ్చు బాధ్యత, దానవాయిపేటలో వారి సామాను దాచుకొనిన యింటిని కాచుకొనుటకు తగిన ఏర్పాటు చేయు బాధ్యత నామీదపడెను. కరకట్టాలలో జీతము తీసికొని కొంతసొమ్ము పంపిస్తామని చెప్పినారు. క్రిమినల్ అప్పీలు 32/40 లో 28-10 40 తేదిన, 30-11-40 తేదిని పనులు అయిన 200 రూపాయలును స్వామినాథన్ గారు సెలవులోనున్న 2½ మాసములలో వారు నామీద పెట్టిన బాధ్యతను నెరవేర్చుటకు ఖర్చు పెట్టితిని. అనేకసార్లు అడిగినప్పటికి వారాసొమ్ము నాకు యివ్వలేదు.

